విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI TELTEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం27 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00


## దసరాకు ఇందిరమ్మ కమిటీలు



**మన వార్త** దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా%ా% అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహాలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా




**-జిల్లా ఇన్ చార్జి మంత్రి కొండా సురేఖ...**

పార్టీలకతీతంగా సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఇన్?చార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. కలెక్టరేట్‌లో మూడు గంటలకు పైగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై మంత్రి కొండా సురేఖ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, అధికారులతో కలిసి సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ప్రైవేటు ఆసుపత్రుల నుంచి నిబంధనల ప్రకారం.. సీఎస్ఆర్ ఫండ్స్ ను వసూలు చేయాలని కలెక్టర్ ను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వారానికి ఎన్ని సార్లు తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ ఓను ఆదేశించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్?రావు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖలో రెగ్యులర్ డీఏఓ లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వానాకాలం సీజన్‌లో జీలుగ విత్తనాల కొరత ఏర్పడిందన్నారు. ఎరువుల బఫర్ స్టాక్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. నిర్మాణం పూర్తయిన ఆయుష్ ఆసుపత్రిని ప్రారంభించాలని మంత్రిని కోరారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చే పనిముట్ల నిధులను ఇతర అంశాలకు మళ్లించారని ఇకపై అలా జరగకుండా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, పల్లారాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

### సిఎం మొగోడు కాబట్టే మిమ్మల్ని గద్దె దించాడు కేటీఆర్

## రాష్ట్రప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఫైర్



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి )**బిఆర్ఎస్ లో మిగిలేది నలుగురే పదేళ్ల దానికి అధికారం రాదు. కేటీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయి. నేతన్న ల పై మొసలి కన్నీరు కరుస్తున్నాడు. నేతన్నల కి బకాయిలు పెట్టీ సారీ చెప్పల్సింది పోయి. బతుకమ్మ చీరాల ను సూరత్ నుండి తెప్పించి కోట్లు సంపాదించి ఎవరు. నేతన్న లపై ఇంకా రాజకీయం చేస్తావా. సిఎం మొగోడు కాబట్టే మిమ్మల్ని గద్దె దించాడు కేటీఆర్. దురహరం పొగరు మాటలు బంద్ చేయడం లేదు బతుకమ్మ చీరల పై ఇంకా రాజకీయం చేస్తావా,కేటీఆర్ నీ బుద్ధి మార్చుకో,మీ ప్రభుత్వం ను ప్రజలే పక్కన బెట్టారు. లోక సభ ఎన్నికల్లో ఏమైంది ఒక్క సీటు గెలువలేదు. మళ్ళీ ఉపఎన్నికలు అంటున్నావ్ వస్తె రూపాలు లేకుండా బి ఆర్ ఎస్ పోతుంది. ఇవ్వాళ సిఎం రేవంత్ రెడ్డి మహిళల సంఘాలకు 1 కోటి 30 లక్షలు చీరాల అర్డర్స్ ఇస్తామని సిఎం చెప్పారు. మహిళలను ఆర్టీసి లోని ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, వారిని రికార్డు డ్యాన్సులు అన్నవ్. అసెంబ్లీ రాని నీ తండ్రి కేసీఆర్, ఎందుకు రావడం లేదు. హైడ్రా తో ప్రజల సంపాదన కాపాడే ప్రయత్నం చేస్తున్నాం. కబ్జా లకు గురి అయిన నాళాలు, చెరువులు కాపాడుతున్నం. నేతన్న లను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే. నీ పై కోపంతో ఏ పథకాలు ఆపడం లేదు, సిరిసిల్ల జిల్లాల్లో జరిగిన అవకతవకల పై అన్ని త్వరలోనే బయటకు తీస్తాం. నీవు సమాధానం చెప్పాల్సి ఉంటుంది నీ హాయంలో ఎందుకు క్రమబద్ధీకరణ చేయలేదుమేము కక్ష్య సాధింపు అనుకుంటే మీ హాయంలో అన్న అధికారులే ఇంకా నిచేస్తున్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు


### టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్...

**- ఘట్ కేసర్ లో దరఖాస్తుల స్వీకరణ...**



**హైదరాబాద్ సెప్టెంబర్27, (మనవార్త)** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజ్ తెలిపారు. గురువారం అన్నోజీగూడలోని ఎస్ బిఆర్ గార్డెన్ లో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వెల్లంకి జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఘట్ కేసర్, మేడిపల్లి జర్నలిస్టుల సమావేశంలో బాల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకార ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉన్నందున అవకాశం ఉన్నంత మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు లభించేలా తాము పాటు పడతామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న ఇళ్ల పట్టాల విషయమై తమ కలలు సాకారం అయ్యే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఇళ్ల పట్టాలతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించడానికి గాను త్వరలో ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇళ్ల పట్టాల కోసం తాము సేకరించిన దరఖాస్తులను ప్రెస్ అకాడమీ చైర్మన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని వారు తెలిపారు. గురువారం దరఖాస్తులు చేయలేని వారు ఈనెల 27 వ తేదీ నాటికి తమ దరఖాస్తు ఫారాలను అన్ని వివరాలతో తమ ప్రాంతాల్లోని జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఒకవేళ ఏదైనా జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉంటే వాటిని రద్దు చేసుకోవడం మంచిదని వారు సూచించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శులు వి.గోవింద రాజ్, డి.రాజురెడ్డి, ఘట్ కేసర్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు కె.నర్సింహ్మా, కె.ఎల్లయ్య, నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శులు, రెండు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారుల సర్వే



**మన వార్త** మూసీ నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు మధ్య అధికారుల సర్వే కొనసాగుతోంది. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు సర్వే చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలో 5 బృందాలతో సర్వే జరుగుతోంది. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకుంటున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్క్ చేయనున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేపట్టనున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### బిట్‌కాయిన్ దందాలో మరో ముగ్గురు అరెస్ట్..

## అందరూ సర్కార్ టీచర్లే




**మన వార్త** యూబిట్ కాయిన్, క్రిప్టో కరెన్సీ చైన్ దందా వ్యవహారంలో ఇప్పటికే ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు తాజాగా మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల బుధవారం మీడియాకు వెల్లడించారు. దాసరి రమేశ్ నిర్మల్ జిల్లా కడెం మండలం కన్నాపూర్ ప్రైమరీ స్కూల్‌లో, బొమ్మిడి ధనుంజయ ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం సోనాలలో, కైరం వెంకటశ్‌గౌడ్ కుభీర్ మండలం దావూజీనాయక్ తండాలో ఎస్‌జీటీలుగా పనిచేస్తూ మరో వైపు యూబిట్ క్రిప్టో కరెన్సీ దందా కొనసాగిన్నారు. స్కీమ్‌పై విస్తృతంగా ప్రచారం చేస్తూ భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఎస్పీ తెలిపారు. యూబిట్ కాయిన్ స్కీంకు బ్రిజ్ మోహన్‌సింగ్ అనే వ్యక్తి అసలు సూత్రధారుడని, ఇతడు దేశవ్యాప్తంగా ఈ దందా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇతడిపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో కేసులు కూడా నమోదు అయ్యాయన్నారు. గతంలో అరెస్ట్ అయిన వారితో పాటు, ప్రస్తుతం అరెస్ట్ అయిన ముగ్గురు ఎనిమిది నెలల నుంచి...దేశ, విదేశాల్లో రహస్య సమావేశాలు సైతం నిర్వహించినట్లు తమ విచారణలో తేలిందని ఎస్పీ చెప్పారు. ఈ దందాలో సూత్రధారులుతో పాటు కీలకంగా వ్యవహరిస్తున్న వారికి చెందిన 11 అకౌంట్లను సీజ్ చేశామన్నారు. ఈ దందాలో పెట్టుబడి పెట్టిన వారంతా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు ముందుకు వస్తే వారికి న్యాయం చేస్తామన్నారు.

## కోడి కూయక ముందే తెరిచే బార్ షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు



**హనుమకొండ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** కమీషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు హన్మకొండ పోలీస్ లు, హన్మకొండ పి.ఎస్ పరిధిలోని డబ్బాలు జంక్షన్ వద్ద గల శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్లో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5.30 గంటల సమయానికే బార్ అండ్ రెస్టారెంట్ తెరిచి మద్యం విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్న బార్ షాపుపై దాడి చేసి ,కౌంటర్ పై ఉన్న మాచర్ల శ్రీనివాస్ రామస్వామి, ఓనర్ అయినా రవీందర్ %ం/శీ% ఓదెలును 3,890/- రూపాయల విలువ గల మద్యంను,కౌంటర్లో గల ఉదయం నుండి మద్యం విక్రయాలు చేసిన 3,650/- రూపాయలను స్వాధీనపర్చుకొని విచారణ నిమిత్తం హన్మకొండ పోలీస్ లకు అప్పగించడమైనది. ఈ అక్రమ మద్యం అమ్మకాలు పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్.ఐ శరత్ మరియు టాస్క్‌ఫోర్స్ టీంని టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూధన్ గారు అభినందించారు.

## వయోవృద్ధుల క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 26. (మన వార్త ప్రతినిధి ) :** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వయోవృద్ధుల క్లినిక్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, సదుల్లా, ఆర్ఎంఓ డాక్టర్ దుర్గ, ఆర్ఎంఓ డాక్టర్ జరీనా భాను, డాక్టర్ శిరీష, డాక్టర్ గణేష్, డాక్టర్ శ్వేత, డాక్టర్ సమత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించండి ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 26. (మన వార్త ప్రతినిధి ) :** విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎంపికైన జిల్లా పిఆర్టీయు టిఎస్ కార్యవర్గ సభ్యులు గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యేకి పరిచయం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన పిఆర్టియు టిఎస్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకై ప్రక్రియ ప్రారంభించిందని ఆయన చెప్పారు. పదవతరగతి లో ఉన్నత ఫలితాలు సాధించి, జిల్లా కు మంచిపేరు తెచ్చేందుకు అందరూ కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు గుట్ట వెంకట్ రెడ్డి, టిఎన్జిఓ మాజీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, తిమ్మారెడ్డి, బుచ్చారెడ్డి, ఎల్లయ్య, మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం



**మన వార్త ప్రతినిధి( సెప్టెంబర్ 26 )** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన రామగుండం థర్మల్ పవర్ ప్లాంటు 800 మె.వా. సింగరేణితో జాయింట్ వెంచర్ కాకుండా కేవలం టి.జి.జెన్ కో ఆధ్వర్యంలో మాత్రమే కట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్లు మరియు అసోసియేషన్లు కలిసి తెలంగాణా రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మొదటిరోజు చేపట్టిన నల్లబాడ్జీల నిరసన కార్యక్రమంలో బాగంగా ఈరోజుకె.టి.పి.యస్.ఏడవదశ మేయిన్ గేటు నందు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన తెలిపారు. టి.జి.జెన్ కోలో నిపునులయిన ఇంజనీర్లు మరియు ఇతర ఉద్యోగులు ఉన్నారని, కె.టి.పి.యస్ ఏడవదశ 800 మె.వా. ఇప్పటికే చాలాసార్లు దేశంలోని అన్నీ 800 మె.వా. లకన్నా పి.యల్.యఫ్. లో నెం.1 స్థానాలు సాదించిందని, రామగుండంలో కట్టబొయే స్థలం కూడా టి.జి.జెన్ కో దేనని సింగరేణితో మరియు ఇతర కంపనీలతో జాయింట్ వెంచర్లు చేయటం వలన టి.జి.జెన్ కో మనుగడ ఉండదని అందువలన ఆర్.టి.యస్(రామగుండం) 800 మె.వా. ప్లాంటుని టి.జి.జెన్ కో ఆధ్వర్యంలోనే నిర్మించాలనీ జాయింట్ వెంచర్ ఆలోచను వెనక్కు తీసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.ఎ.సి. నాయకులు మంగీలాల్, మధుబాబు, బ్రహ్మజీ, మహేష్, గిరిధర్, రాజేందర్,మజీద్, రాధాక్రిష్ణ, నరసిమ్హారావు, వెంకటేశ్వర్లు, సయ్యద్, దనయ్య, యాస్మీన్,యాకూబ్, అశ్విని,అనూష, ఇతరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ



**-నివాళులు అర్పించిన మేయర్, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్**

**హనుమకొండ సెప్టెంబర్26(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్ ):** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం గ్రేటర్ 31వ డివిజన్ పద్మాక్షి రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, ఎంపి, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అన్నారు.

## చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26( మన వార్తా ప్రతినిధి)** చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత వీరు 1919లో జన్మించి 10, సెప్టెంబర్ 1985లో పరమ పదించారు 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు నాలుగో సంతానముగా చాకలి ఐలమ్మ జన్మించింది పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్య తో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది (అప్పటికి ఆమె వయస్సు 13 ఏడ్లు) వీరికి 5 గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తి వారికి జీవనాధారం 1940-1944 మధ్యకాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్ రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ అగ్రకులాల స్త్రీలు దొరసానులు కూడా దొర అని పిలవకపోతే ఉధృత కులాలతో పాటు వారి అణువుడు కత్తెలలో కూడా ఉన్న రక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలు విరుచుకు పడేవి తమను దూరాన్ని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీ మీద తమ భర్తలను ఉసి గొల్పి దగ్గరుండి అఘయిత్యం చేయించేవారు ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరేవ్వాడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించు కోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడ బగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి. ఈ దొర గాడు ఇంతకంటే ఇంకా నన్ను ఏ విధంగా నష్టపెట్టగలడు అని తనలో తాను ప్రశ్నించుకున్నది నీ దొరోడు ఏం చేస్తాడు రా అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేత బూని గుండాలను తరిమికొట్టింది కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది ఐలమ్మ భూ పోరాటంలో విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు ఐలమ్మ భూ పోరాటంలో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటంలో చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ జరిగింది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10-1985 న అనారోగ్యంతో మరణించింది.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 26. (మన వార్త ప్రతినిధి ) :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ ఉత్పకారిణి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్రా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. చాకలి ఐలమ్మ జయంతి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న జరుపుకుంటారు. చాకలి ఐలమ్మ తెలంగాణా ప్రాంతంలో జాతిపరమైన విముక్తి పోరాటంలో ప్రముఖంగా నిలిచిన మహిళా నాయకురాలు. ఆమె తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో, జమీందారీ వ్యవస్థ మరియు నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి, సామాజిక న్యాయం కోసం ప్రతీకగా నిలిచారు. ఆమె జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటూ, ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటారు, ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలో, మహిళా సాధికారత మరియు సామాజిక న్యాయం కోసం ఆమె అందించిన కృషిని గుర్తుచేసుకుంటారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 26. (మన వార్త ప్రతినిధి ):** చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ తెగువను పోరాట పటిమను పరిచయం చేసిన చాకలి ఐలమ్మ ను ఈ సందర్భంగా స్మరించుకుని ఘనంగా నివాళులర్పించడం జరిగింది అని ఆయన చెప్పారు. వారు చూపిన బాటలో నడుస్తూ తెలంగాణ మహిళలను శక్తి మంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మహిళల గౌరవాన్ని పెంచేందుకు మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప చారిత్రక నిర్ణయమని, ఆయన స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని, భావి తరాలకు ఆమె చరిత్ర ను అందించేందుకు పాఠ్య పుస్తకాలలో పొందుపరిచి భావి తరాలకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటా చాకలి ఐలమ్మ విజయగాధ ప్రతిధ్వనిస్తునే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి ఇందిర, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎల్లంగారి భరత్ కుమార్, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, ఖాజా పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, సిజె బెనహర్, అవేజ్, ఫయాజ్, ఏర్పుల నాగరాజు, కె.శివప్రసాద్ రెడ్డి, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక పోరాట సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 26. (మన వార్త ప్రతినిధి) :** ఎంతో చరిత్ర కలిగిన మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంగా నామకరణం చేయడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని చాకలి ఐలమ్మ చౌరస్తా (రైల్వే స్టేషన్ చౌరస్తా) వద్ద రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభా లో సగభాగం ఉన్న మహిళలకోసం వారి సంక్షేమానికి ఈ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ వారసురాలికి మహిళా కమిషన్ సభ్యురాలు గా నియమించి ఆమెకు గౌరవం ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ నాడు చూపిన ధైర్యాన్ని , పోరాట స్ఫూర్తిని మహిళలు అందిపుచ్చుకొవాలని ఆయన సూచించారు. ఆమె చరిత్ర ను భావితరాలకు అందించాల్సిన అవసరం మరియు బాధ్యత మనందరిపై ఉందని అందుకే ఆమె వీర గాధను పాఠ్య పుస్తకాలలో పొందుపరిచి అందించాలని ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఖచ్చితంగా రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలు చేసి వాళ్ళ నమ్మకాన్ని నిజం చేస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన చెప్పారు. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి రాజ్యసభ సీటు ను ఒక యాదవ్ సోదరుడికి ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఈ ప్రభుత్వం ఇస్తుందని వారి ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అని అందుకే ప్రజా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనంతరం రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, ఎల్లంగారి భరత్ కుమార్, రాములు యాదవ్, నగేష్, భరత్, చంద్రమౌళి, మహేష్, బండారి బాలు, శేఖర్, సాయి మరియు రజక రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం



**-కుడా మాజీ చైర్మన్ నంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్**

**ఎ ౕ ా న ్మ క ొ ం డ ౕ సెప్టెంబర్26(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్) :** చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నాయకులు నార్లగిరి రమేష్ అధ్యక్షతన గురువారం రోజున బాలసముద్రం లోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లో నిర్వహించారు. ముఖ్య అతిధిగా వచ్చి ఈ సందర్బంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.తెలంగాణ సాయుధ రైతాగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని కొనియాడారు బహుజన పోరుబిడ్డ, నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ అని అన్నారు దున్నేవాడికి భూమి దక్కాలని, పండించే వాడికే పంట దక్కాలని పోరాడిన ఉద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు బహుజన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అన్నారు కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, శ్రీనివాస్, హరినాథ్, మోహన్, రాజు, నాయకులు సుంచు కృష్ణ, సల్వాజీ రవీందర్ రావు, పరుశురాములు, రాజు, శ్రీనివాస్, శ్రీధర్ రావు, జానకిరాములు, రమేష్, అఫ్జల్, దేవి, రామ్మూర్తి, గంద్రకోట రాకేష్ యాదవ్, నగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిగ్ టీవీ ఉచిత మెగా మెడికల్ క్యాంపు




**జహీరాబాద్, సెప్టెంబర్ 26 ( మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం శాంతినగర్ కెజిఎన్ ఫంక్షన్ హాల్లో నేడు శుక్రవారం రోజున బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బిగ్ టివి స్థానిక విలేకరి హరికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ మెగా క్యాంపులో అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వబడునని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**

కేంద్రంలోని పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పార్టీ లకు అతీతంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా.హాజరైన.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ కొండూరు రవీందర్ రావు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఐలమ్మ ఆనాడు. ఎన్నో వీర పోరాటాలు చేసి మన రజక కుల హక్కుల కోసంపోరాటాలు చేసినవారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనిఎన్నో పోరాటాలు చేసిన మహావీరాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల రజక సంఘ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హమీద్ నాయకులు అశోక్ బిఆర్ యాస్ పార్టీ నాయకులు పాపగారి వెంకటస్వామి గౌడ్ మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ మరియు రాజు పంతులు సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్ గంధ్య డపు రాజు మాజీ ఎంపిటిసి ఎగ దండి స్వామి యాదవ్ రాజేందర్ రెడ్డి నర్సింగరావు శేఖర్ గౌడ్ వహీద్ మహబూబు అలీ బండ రమేష మాజీ ప్రజా ప్రతినిధులు గంభీరావుపేట నాయకులు ఉన్నారు.


## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి: యర్రగాని కృష్ణయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాల పెంపుదలకు,పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏ ఐ టి యు సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఫారెస్ట్రీ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత దసరా పండుగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5000/- రూపాయలు ఇన్సెంటివ్ కింద చెల్లిస్తున్నారని ఇది ఏఐటియుసి గుర్తింపు సంఘం సాధించిన విజయమని తెలిపారు. గతంలో కూడా బ్యాంకు వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ అమలు,హాస్పటల్ పుస్తకాలు తదితర హక్కులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని అమలు చేయించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించుకోవడానికి,ఈ ఎస్ఐ అమలు ,వేతనాల పెంపు తదితర సమస్యలను పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు,ఆదిలక్ష్మి ,సుజాత,రంజిత్,సురేష్,మణెమ్మ, రమేష్,రాము, సాగర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత నే సేవ పై ప్రజలకు అవగాహన



**జహీరాబాద్, సెప్టెంబర్ 26 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం అధికారులు స్వచ్ఛత నే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పర్యావరణ పరిరక్షణ ఇంజనీర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డు నంబర్ 7 లో ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే చెత్త మిశ్రమం పై పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్య రాని తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనం : కొత్తగూడెం సిఐ కరుణాకర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనం అవుతుందని సిఐ కరుణాకర్ కొత్తగూడెం పట్టణం వన్ టౌన్ పరిధిలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఆర్టీసి సిబ్బంది, ఆటోడ్రైవర్లు, ప్రయాణికులకు గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు బానిసల్కై యువత తమ ఉజ్వల భవిషత్‌ను చేజేతులా పాడు చేసుకుంటున్నారని చెప్పారు. బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సిఐ కరుణాకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, డిఎస్పి సూచనలతో నిషేదిత మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడి చెడు మార్గంలో వెళ్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా పిల్లల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చెడు సావాసాలతో యువత పెడదారి పట్టకుండా మద్దు పదార్థాల నిర్మూలనకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నిత్యం పిల్లల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, టోల్‌ఫ్రీ నెంబర్ 100కు లేదా పోలీసులకు తెలియజేయాలని సిఐ సూచించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం



**-చివరి వరకు ఎర్ర జెండా వీడని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**-దొరలకు వ్యతిరేకంగా ఉద్యమించి గడగడలాడించిన తెలంగాణ పోరు బిడ్డ ఐలమ్మ**

**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ పోరు బిడ్డ, వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు స్పష్టం చేశారు. తన మాటలను తూటాలుగా మలుచుకొని దొరల గడీలను గడగడలాడించిన వీరనారి ఐలమ్మ తెలంగాణ రైతాంగ విప్లవాగ్నిగా నిలిచినట్లు గుర్తు చేశారు. మొదటగా పాలకుర్తి దొరలపై ఉద్యమించిన ఆమె ఎన్నో అవమానాలు, కుటుంబ అఘాయిత్యాలు భరించి భూ పోరాటాలకు శ్రీకారం చుట్టిన ఐలమ్మ పేద బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేస్తూ ఎర్రజెండాతో దొరల గుండెల్లో నిద్రించినట్లు చెప్పారు. ఆమె పోరాటం, ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆధునిక పరిణామానికి నాంది పలికి చక్కటి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన తొలితరం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం బాధ్యులు మెతుకు నర్సింలు, శ్రీధర్, రాజయ్య, నేతలు రవీందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, గాడిపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మోహన్, రాములు గౌడ్, సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, సురేష్, కన్నా యాదవ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు...



**వేములవాడ, సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర వనిత,చిట్యాల చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకల సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రూరల్ మండల సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, యాదగిరి ప్రసాద్ రావు, కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్ ,కొండ నర్సయ్య, వెంగల శ్రీకాంత్ గౌడ్, రజక సంఘం రూరల్ అధ్యక్షులు మొగిలి అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య,మాజీ సర్పంచులు పిట్టల వెంకటేష్, వెంకట్ రెడ్డి, సోమినేని బాలు, మ్యాకల శ్రీనివాస్,పోతు అనిల్, దేవరాజు, ప్రేమ్ చారీ, పర్వేజ్,అసద్, రఫీ,రమేష్, నర్సయ్య,రజక సంఘం సభ్యులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు,నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్.**


**వేములవాడ, సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ .

# జమ్మికుంట మండల విద్యాధికారి గా హేమలత బాధ్యతలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** మండల నోడల్ అధికారులకు ఎం ఈ వో లుగా విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు చేపట్టారు.జమ్మికుంట మండల విద్యాధికారి గా ఎం హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకముందు బిజిగిరి షరీఫ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించారు.ఇక్కడ పనిచేసిన ఎం ఈ వో బదిలీపై వెళ్ళగా నూతన ఎం ఈ వో గా హేమలత బాధ్యతలు చేపట్టారు. నూతన ఎం ఈ ఓ కు సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎం ఈ ఓ మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ వృత్తిరీత్యా సేవలందిఇస్తానని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించే దిశగా కృషి చేస్తానని చెప్పారు.

# రైల్వే స్టేషన్ ఆవరణలో శుభ్రత..




**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలు కుమార్ అధ్యక్షుల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో కళాశాల నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో చెత్త ను,ప్లాస్టిక్ వస్తువుల తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడకం అదికమైందని అన్నారు.ప్లాస్టిక్ వస్తువుల అరికట్టి పర్యావరణన్ని పరిరక్షించాలని తెలిపారు. పర్యావరణానికి ప్రమాదకరంగా తయారైన ప్లాస్టిక్ మహాభారతం దారిమికొట్టి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రవి, రవీందర్, అధ్యాపకులు రాజ్ కుమార్, ఉమా కిరణ్, కిరణ్ కుమార్, రవి ప్రకాష్, శ్రీనివాస్,అరుణ్ రాజ్, శ్రీనివాస్, సాయి, శ్రీకాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్ అభివృద్ధిపై కాంగ్రెస్ సర్కార్ కు నిర్లక్ష్యం తగదు



**-ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి**

**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడనాడాలని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరీ చేసిన నిధులను రద్దు చేయకుండా తిరిగి కేటాయించాలని సూచించారు. సుమారు రూ 200 కోట్లు కేటాయిస్తే అసంపూర్తిగా నిలిచిన రింగ్ రోడ్డు, రహదారులు వంటి శాశ్వత పనులు పూర్తి చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అంతేకాకుండా మాతా శిశు కేంద్రాన్ని పూర్తి స్థాయిలో.వినియోగంలోకి తేవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిధులు కేటాయించాలని, సీఎం రిలీఫ్ ఫండ్ వెంట వెంటనే మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా రూ వేల కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ పై ఉందని వివరించారు.

# నిరుపేద చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించండి



**-సిపిఐ నేతల వినతి పత్రం అందజేత**

**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద నిరుపేద చిరు వ్యాపారులకు జీవనోపాధి కోల్పోగా, గజ్వేల్ బస్టాండ్ వద్ద జీవనోపాధి పొందేందుకు వారికి అవకాశం దక్కేలా చూడాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని గురువారం సిద్దిపేట జిల్లా ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్, గజ్వేల్ నియోజకవర్గ సీపిఐ కార్యదర్శి శివలింగు కృష్ణ లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఆయనకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద 30 కుటుంబాల నిరుపేదలు కంకులు కాల్చి వాటిని విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. అయితే వారు ఉపాధి పొందుతున్న ప్రాంతంలో నూతన బస్టాండ్ నిర్మాణం జరుగుతుండడంతో ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి న్యాయం చేయాలని మొరపెట్టుకోగా, ఆర్టీసీ అధికారుల దృష్టికి తెచ్చి న్యాయం జరిగేలా చూస్తానని నర్సారెడ్డి హామీ ఇచ్చినట్లు వారు వివరించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**-సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్,ఆచార్య గడ్డం భాస్కర్**

**-కమలాపూర్ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి కళ్యాణ్**

కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదినం సందర్భంగా ఈ నెల 27 న సాయంత్రం 4 గంటలకు హనుమకొండ మాస్టర్ జి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆచార్య గడ్డం భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా నేటితరం విద్యార్థులకు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర, రాజకీయ ప్రస్థానం, ఉద్యమ నేపథ్యం, సామాజిక కార్యక్రమాల అవగాహనపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కావున విద్యావంతులు, విద్యార్థులు,యువకులు,విద్యార్థి నాయకులు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

# కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**-లేబర్ కోడ్ ప్రతుల దహనం**

**హసన్ పర్తి సెప్టెంబర్26(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని హసన్ పర్తి సీఐటీయూ మండల కన్వీనర్ పుల్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హసన్ పర్తి మండల సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా పుల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్, 2020లో ఐఆర్ కోడ్,ఓఎస్ హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్ లను పార్లమెంట్లో ఆమోదించిందని,వాటిని వెంటనే రద్దుచేయాలని అన్నారు.అంతకు ముందు ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడులను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని అన్నారు.వాటివల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముకాసిందని తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోర్టులను రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్కచేయలేదని వారు విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ధ్రువీకరణ వ్యవస్థ తొలగించబడి, ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టమని అన్నారు.300 కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కనకస్వామి,బాబు, రాజు,రాజయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలక సాయం అందజేత :చారిటబుల్ ట్రస్టు



**వేములవాడ సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** సిరిసిల్ల పట్టణం పద్మానగరుకు చెందిన నిరుపేద కార్మికుడు అల్వాల పరుశురాం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబం దయానియ స్థితిలో ఉంది. ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న పరశురాం మృతి చెందడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులులేని నిరుపేద కావడంతో దయచేసి మనసున్న మారాజులు ఆర్థికంగా ఆదుకోవాలని వారి బంధువులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో ట్రస్టు మరియూ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో దాతలు మానవతా దృక్పథంతో స్పందించి 16,169/- రూపాయలు అందించడంతో సిరిసిల్ల వెళ్లి పరశురాం సతీమణి అల్వాల సువర్ణకు చెక్కు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.మృతుని భార్య అల్వాల సువర్ణ మాట్లాడుతూ మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారానే ముందుగా మాకు ఆర్థిక సాయం అందిందని, మాకు ఉండడానికి ఇల్లకూడా లేదని, వాగు ఒడ్డున గల ధర్మశాల వద్ద అంత్య క్రియలు నిర్వహిస్తున్నా మని ఇంకా ఎవరైనా దాతలు స్పందించి తమకు తోచినసాయం అందించా లని ఆర్థికసాయం అందించిన దాతలకు మరియూ ట్రస్టు వారికి ఋణపడి ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, గొండ ప్రసాద్, నక్క వేణు, పిట్టల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ముదిరాజుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్



**-వర్షాకాలం చివరి దశకు చేరుకున్న దృష్ట్యా...**

**-వెంటనే చేప పిల్లల పంపిణీ చేపట్టాలి...**

**-మహాసభ రాష్ట్ర వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్...**

**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ముదిరాజుల సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆరోపించారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్నప్పటికీ చెరువులు, కుంటల్లో చేప పిల్లల విత్తనాలు వేయకపోవడంతో ముదిరాజులు, గంగపుత్రుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 26357 చిన్న నీటి వనరులు ఉండగా, గత ప్రభుత్వం రూ 100 కోట్లు కేటాయించి సకాలంలో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ల పేరిట నిర్లక్ష్యం చేయడంతో నేటి వరకు చేప పిల్లల పంపిణీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం గ్రామాల్లోని మత్స్యకార సొసైటీలకు భాగస్వామ్యం కల్పించి చేపల పెంపకం చేపట్టగా, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొన్నట్లు విమర్శించారు. గ్రామాల్లోని చెరువులు కుంటల్లో సమృద్ధిగా నీరు చేరిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, కాలం మరింత దాటితే చేపల పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపి ముదిరాజులు, గంగపుత్రులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. చేప విత్తనం కనీసం మూడు ఈచులకు తగ్గకుండా ఉండాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరి మత్స్యకారులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు నర్సింలు, భాస్కర్, మనోహర్, రమేష్, చంద్రం, సత్యనారాయణ, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దామోదర్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ గర్భిణీలకు శ్రీమంతం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి డి ఓ పి విజయ కుమారి హాజరై దీపం ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 8 మంది గర్భిణీలకు శ్రీమంతం చేశారు. తదుపరి చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోషకాహార లోపం సంక్షోభాలను అరికట్టడానికి, పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లుల కోసం పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం పోషణ్ అభియాన్ పథకం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని 2018 మార్చి 8న రాజస్థాన్‌లోని జుంజునులో ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ పథకాన్ని భారత ప్రభుత్వం ఒకే గొడుగు కింద సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ మరియు పోషణ్ అభియాన్ వంటి అనేక కార్యక్రమాలను ఒకే గొడుగు కింద సమ్మిళితం చేసింది. పోషకాహార లోపాన్ని తగ్గించడానికి తల్లులకు ప్రసవానికి ముందు మరియు ప్రసవానంతర మద్దతు కోసం ప్రత్యేకమైన 1,000-రోజుల విండోను లక్ష్యంగా చేసుకోవడం పోషణ్ అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ఉమాదేవి, సీతా, వెంకటరమణ, అనురాధ, అంగన్వాడీ టీచర్లు గోనెమని, ఎన్ ప్రమీల, కే రజిత, వెంకటరమణ, నందిని, వెంకటలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని వేములగట్ రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్ లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో భాగంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ వీర నారి చాకలి ఐలమ్మ మహిళా అయినప్పటికీ పేద ప్రజల హక్కుల కోసం చూపిన తెగువ మరువలేనిది అన్నారు. ప్రపంచంలో ఉన్న మహిళలందరూ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఆమె పోరాడిన తీరు ఆదర్శప్రాయమన్నారు. చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడుస్తామని రజక సంఘం నాయకులంతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాట రాములు, పుల్లయ్యగారి నారాయణ, మంగరి స్వామి. కర్రోల్ల బిక్షపతి అధ్యక్షుడు తిప్పరం.నాగేష్, కర్రెల కర్ణాకర్, పూలయగారి రాజేశం, పుల్లయ్యగారి వెంకటేష్ కార్యదర్శి ప్యాట కిష్టయ్య, ప్యాట స్వామి, గంగోళ్ళ, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, సెప్టెంబర్ 26 ( మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా జరిపారు. జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ లో జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ



**హసన్ పర్తి సెప్టెంబర్26(మనవార్తప్రతినిధి కోడెపాక శ్రీకాంత్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తికి చెందిన గుడికందుల ఎర్రగట్టు అనారోగ్యంతో మరణించడంతో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఇదే గ్రామానికీ ఆకుతోట బిక్షపతి ఇటీవల గుండెపోటుతో మరణించటంతో వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్దమ్మ సమ్మక్క కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో గాజుల రాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,మాజీ జడ్పీటీసీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మేకల ఆనంద్, వెంకటస్వామి,బల్సుకూరి శ్రీనివాస్, వీసం సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డే ప్రతిజ్ఞ




**శంకరపట్నం,సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే పురస్కరించుకొని శంకరపట్నం మండల కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎకో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంటల్ పై డాక్టర్ శ్రావణ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ వాడకంపై , చెట్లను నాటడం,ఫిజికల్ యాక్టివిటీస్పై చిన్న పనులకి వెహికల్స్ వాడకుండా సైకిల్స్ వాడకంపై లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ డాక్టర్ శ్వేత డాక్టర్ సన ఆదిభ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృసంస్థలోకి సీపీఐ ఏఐటీయూసీలో చేరిన గుత్తుల




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26( మన వార్తా ప్రతినిధి )** పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించిన సాబీర్ పాషా. ఏఐటీయూసీ, సీపీఐలో సుదీర్ఘకాలం పనిచేసి పార్టీ వీడిన మాజీ ఏఐటీయుసీ జిల్లా ప్రధానకార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ తిరిగి మాతృ సంస్థలో చేరారు. ఈ మేరకు చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు ఏరియాలోని సీపీఐ కార్యాలయం 'రజబ్ ఆలీ భవన్'లో గురువారం జరిగిన కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం, పేద ప్రజలకోసం పోరాడే తత్వం ఉన్న వారు బూర్జువా పార్టీలలో ఇమడలేరని అన్నారు. ప్రజలకు, కార్మిక వర్గానికి మరింత సేవలు అందించేందుకు నిర్ణయం తీసుకొని తిరిగి పార్టీలో చేరేందుకు గుత్తుల ముందుకు వచ్చారని, పార్టీ, ప్రజాసంఘాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పదవులకోసం కాకుండా ప్రజాసేవకోసం ముందుకు వచ్చేవారిని పార్టీ ఆదరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, జి.బీరస్వామి, భూక్య దస్రు, జక్కుల రాములు, యాంఢ్ర మహేష్,భాగంమహేశ్వరరావు, గోపి కృష్ణ, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు స్థలం కబ్జా చేసిన వారిపై చర్యకు డిమాండ్



**గజ్వేల్ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** మున్సిపల్ పరిధిలోని తూప్రాన్ రోడ్డు సర్వే నెంబర్ 594 లో ఒక ట్రాక్టర్ సంస్థ అక్రమంగా రోడ్డును కబ్జా చేసి షోరూమ్ నిర్మించగా, వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ గౌడ్ గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్యకు గురువారం వినతిపత్రం అందజేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా షోరూమ్ ఏర్పాటు చేయడంతో పాటు సెల్లార్ కూడా నిర్మించినట్లు కమిషనర్ దృష్టికి తెచ్చారు. కాగా గజ్వేల్ సంగుపల్లి గ్రామాల మధ్య గల రోడ్డు ఇరు గ్రామాల అవసర నిమిత్తం వదిలిపెట్టగా, ఆ స్థలాన్ని సదరు సంస్థ కబ్జా చేసినట్లు నక్క రేగొండ గౌడ్ స్థానిక మీడియాతో తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కమలాపూర్ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలి వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు జిల్లా నాయకులు హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా కార్యదర్శి కోడెపాక రవీందర్ మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవలని అన్నారు ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు వైనాలా సాంబయ్య మీరుపూరి విజయ్ దొడ్డిపాటి సారయ్య మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జి చరణ్ పటేల్ మరియు రజక సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం అందించండి




**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ...**

**హన్మకొండ సెప్టెంబర్ 26(మనవార్తప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో వున్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసు నమోదయిన వారంరోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని. స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కైనంత వరకు న్యాయం చేయాలని, ప్రజా వాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని,పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోద్కైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకోనేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనీఖీలు నిర్వహించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని. ముఖ్యంగా రొడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్లు తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకొవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్,సురేష్కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ



**శంకరపట్నం,సెప్టెంబర్ 26 (మనవార్త ప్రతినిది నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ ఆధ్వర్యంలో గురువారం 30మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన హిందీ దివస్ లో భాగంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు శారదను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కంకణాలను నీరజ హిందీ భాష గొప్పతనం అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** చిట్యాల చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆమె విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ ఆమె వర్ధంతి జయంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అంతేకాకుండా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండి పై ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు,రజక సంఘం కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత ఐలమ్మ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు మల్లేష్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం ఒంటరిగా పోరాటం చేసి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. మహిళా శ్రీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి తీసుకొని తన ఆశయాలను కోసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు వరంగంటి సదానందం, బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ పల్లపు రవి, రజక సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి, తుడి రవిచంద్ర రెడ్డి, కార్యదర్శి పూసల శ్రీనివాస్, ఎల్కాపెల్లి శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గుతుంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,26,(మన వార్త)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి - భౌరం పేట్ రహదారి లో 60 లక్షల రూపాయల ఎమ్మెల్యే సీడీపీ నిధులతో నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. అంతేకాక రోడ్ల అభివృద్ధి ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి జరుగుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మా రావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, భరత్, సత్యనారాయణ, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు సగ్గిడి శ్రీను, మైసిగారి శ్రీకాంత్, సగ్గిడి పద్మా రావు, బాలరాజు యాదవ్, శ్యామ్, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మీనా రావు, సురేందర్ రెడ్డి, దశరథ్, దుర్గారావు, పరుశు రాం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నేలకొరిగిన వరి పంట



**శంకరపట్నం,సెప్టెంబర్ 26 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చేతికొచ్చిన వరి పంట నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని కన్నాపూర్, ముత్తారం, మొలంగూర్ చింతలపల్లి గ్రామాలలో కోతకచ్చిన సమయంలో వరి పంట నేలకొరగడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బొంతల గణపతి అనే రైతుకు తీవ్ర నష్టం వాటిలిందని వాపోయాడు. అప్పులు చేసి వరిపంటను ఇంతకాలం కాపాడుకుంటూ వచ్చామని, కష్టపడ్డ కష్టమంతా ఒక్క వానతో వరి మొత్తం నేలమట్టం అయిందని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.